# నిజాం సంస్థానంలో అధికారిక రేడియో పేరు?

**ఎస్ఐ & కానిస్టేబుల్**
**తెలంగాణ చరిత్ర**
**ప్రత్యేకం**

## తెలంగాణ సాయుధ పోరాటం

ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉంది. తెలంగాణ ప్రజలు తమకు ఎదురైన అవమానాలు, అక్రమాలకు వ్యతిరేకంగా ఏకమై చైతన్యవంతంగా గళమెత్తారు. భూమి కోసం, భుక్తి కోసం, నిరంకుశ నిజాం పాలన నుంచి విముక్తి కోసం నిరాటంకంగా సాగిన ఒక మహోజ్వలిత ఘట్టంగా దీన్ని అభివర్ణించ వచ్చు. తెలంగాణ సమాజమంతా ఏకమై ఖాసీం రజ్వీ దురాగతాలకు వ్యతిరేకంగా పోరాడింది. బాంఛన్ కాల్మొక్త దొరా.. అనే బానిసత్వం నుంచి భావ స్వాతంత్ర్యంలోకి అడుగుపెట్టిన చరిత్ర వీర తెలంగాణది. ప్రపంచంలోనే తుపాకీ పట్టిన తొలి మహిళ ఆరుట్ల కమలాదేవిది తెలంగాణే.

హైదరాబాద్ సంస్థానం కింద 16 జిల్లాలు ఉండేవి. వీటిలో తెలంగాణ ప్రాంతం నుంచి ఎనిమిది, మరాట్వాడా ప్రాంతం నుంచి అయిదు, కన్నడ ప్రాంతం నుంచి మూడు జిల్లాలున్నాయి.

**తెలంగాణ ప్రాంత జిల్లాలు:** నల్లగొండ, వరంగల్, ఆదిలాబాద్, మెదక్ (మెతుకు), కరీంనగర్ (ఎలగందుల), మహబూబ్‌నగర్ (పాలమూరు), నిజామాబాద్ (ఇందూరు), రంగారెడ్డి (అత్రాపుబల్దా).

**మరాట్వాడా ప్రాంత జిల్లాలు:** పర్భనీ, ఉస్మానాబాద్, ఔరంగాబాద్, నాందేడ్, బీడ్.

**కన్నడ ప్రాంత జిల్లాలు:** రాయచూర్, గుల్బర్గా, బీదర్.

నాటి హైదరాబాద్ సంస్థానంలో హిందువులు 88 శాతం, ముస్లింలు 12 శాతం ఉండేవారు.

### తెలంగాణ సాయుధ పోరాటానికి ప్రధాన కారణాలు

1) భూస్వాముల ఆగడాలు
2) రజాకార్ల అణచివేత చర్యలు
3) అధిక పన్నుల వసూలు
4) వెట్టి చాకిరీ, బానిసత్వం
5) హిందూమత వ్యతిరేక చర్యలు
6) వడ్డీ వ్యాపారం
7) ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు
8) తెలుగు భాషకు జరిగిన అవమానం

### ప్రముఖుల వ్యాఖ్యానాలు

1. నా తెలంగాణ కోటి రతనాల వీణ
   – దాశరథి కృష్ణమాచార్యులు
2. తెలంగాణం రైతుదే.. ముసలి నక్కకు రాచరికం దక్కునే.
   – దాశరథి కృష్ణమాచార్యులు
3. ఓ నిజాం పిశాచమా... కానరాడు నిన్ను పోలిన రాజు మాకెన్నడేని
   – దాశరథి రంగాచార్యులు
4. మా నిజాం రాజ్యం.. కల్తీ లేని మధ్య యుగపు భూస్వామ్య వ్యవస్థ
   – రావి నారాయణ రెడ్డి

### గుర్తుంచుకోవాల్సిన అంశాలు

- హైదరాబాద్ సంస్థానంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన సంవత్సరం – 1939.
- తెలంగాణ ప్రాంతంలో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటంగా అవతరించిన కాలం – 1946-1951.
- ఉర్దూ భాషలో స్వచ్ఛంద కార్యకర్తను 'రజాకార్' పేరుతో పిలిచేవారు.
- తెలంగాణలో 1946 నవంబర్ 2న సైన్యంతో తొలిసారిగా ప్రజా పోరాటం జరిగిన ప్రాంతం – పాత సూర్యాపేట.
- తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల చేతిలో హత్యకు గురైన తొలి ఆర్య సమాజ కార్యకర్త – డాక్టర్ నారాయణ రెడ్డి.
- గోండు వీరుడు, గిరిజన జాతి ముద్దుబిడ్డ, కొమరం భీంను నిజాం పోలీసులు హత్య చేసిన తేది – 1940 సెప్టెంబర్ 1.
- తెలంగాణ ప్రాంతంలో లెవీ విధానాన్ని ప్రవేశపెట్టిన సంవత్సరం – 1943.
- రజాకార్లకు శిక్షణ ఇచ్చే వ్యక్తి పేరు – మీర్‌కాజ్.
- రజాకార్ల ప్రత్యేక దుస్తులు – ఖాకీ సైనిక షర్టు, ఖాకీ ప్యాంటు.
- 'ట్రాజెడీ ఆఫ్ హైదరాబాద్' గ్రంథ రచయిత – మీర్ లాయక్ అలీ
- తెలంగాణ రాష్ట్రంలో గోండులు ఎక్కువగా స్థిరపడి ఉన్న జిల్లా – ఆదిలాబాద్.
- 'మా భూమి' అనే ప్రసిద్ధ నాటకాన్ని రాసిన వారు – వాసిరెడ్డి భాస్కరరావు, సుంకర సత్యనారాయణ.
- జాతిపిత మహాత్మా గాంధీ వరంగల్ నగరాన్ని సందర్శించిన తేది – 1946 ఫిబ్రవరి 5.
- హైదరాబాద్ సంస్థానంలో కాంగ్రెస్ పార్టీ శాఖను ఏర్పాటు చేసిన తేది – 1938 జూలై 29.
- హైదరాబాద్ సంస్థానం విస్తీర్ణం – 83,000 చదరపు మైళ్లు.
- హైదరాబాద్ సంస్థానంలో స్థానిక ప్రజలు మాట్లాడే భాషల సంఖ్య – మూడు.
- హైదరాబాద్ సంస్థానంలో అధికార భాష – ఉర్దూ.
- తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వం చేపట్టినవారు – పి.సి జోషి.
- నిజాం సంస్థానంలో అధికారిక రేడియో పేరు – దక్కన్ రేడియో.
- 'హైదరాబాద్ చారిత్రక వైభవం' గ్రంథ రచయిత – డాక్టర్ ఫజల్లా ఖాన్.
- హైదరాబాద్ సంస్థానానికి చివరి ప్రధానిగా పని చేసినవారు – మీర్ లాయఖ్ అలీ.
- 'తెలంగాణ ప్రజల సాయుధ పోరాటం' గ్రంథ రచయిత – దేవులపల్లి వేంకటేశ్వరరావు.
- తెలంగాణ ప్రాంతంలో భూస్వాములను 'దేశ్‌ముఖ్' పేరుతో పిలిచేవారు.
- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను నాలుగు భాగాలుగా విభజించవచ్చు.
  **మొదటి దశ:** 1939 – 1946
  **రెండో దశ:** 1946 – 1947 జూన్
  **మూడో దశ:** 1947 జూన్ – 1948 సెప్టెంబర్ 17
  **నాలుగో దశ:** 1948 సెప్టెంబర్ 17 – 1951 అక్టోబర్ 21
- 'కామ్రేడ్స్ సంఘం'ను స్థాపించిన సంవత్సరం – 1940.
- కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించిన సంవత్సరం – 1946 నవంబర్.
- 'మా నిజాం రాజు.. జన్మజన్మల బూజు' అని పేర్కొన్నవారు – దాశరథి రంగాచార్యులు.
- వట్టికోట అళ్వారుస్వామి రాసిన ప్రసిద్ధ నవల – 'ప్రజల మనిషి'.
- 'బండెనక బండిగట్టి
  16 బండ్లు గట్టి..
  నైజాం సర్కరోడ' అనే ప్రసిద్ధ గేయాన్ని రాసిన వారు– బండి యాదగిరి.
- భారతదేశంలో సంస్థానాలను రద్దు చేసిన సంవత్సరం – 1956.
- తెలంగాణలో దేశ్‌ముఖ్ (భూస్వాములు) ఇళ్లను 'గడీలు'గా పిలిచేవారు.
- నిజాం ప్రభువు సొంత భూములను 'సర్ఫే ఖాస్' పేరుతో పిలిచేవారు.
- భాగ్యనగర్ రేడియోను నిర్వహించిన వారు – గడియారం రామకృష్ణారావు.
- 'ట్రైబల్ హైదరాబాద్' గ్రంథ రచయిత – హైమన్ డార్ఫ్.
- తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ సొంత గ్రామం – పాలకుర్తి.
- నిజాం రాజ్యంలో వడ్డీ వ్యాపారం పేరు – నాగువడ్డీ.
- 'కమ్యూనిస్టు స్టాలిన్ గ్రాడ్'గా పేర్కొన్న నగరం – విజయవాడ.
- భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీలో తొలిసారిగా చీలిక ఏర్పడిన సంవత్సరం – 1964.
- నక్సలైట్ ఉద్యమం ఆవిర్భవించిన ప్రాంతం – నక్సల్ బరి, పశ్చిమ బెంగాల్.